# People should be aware of cyber crimes."?Chain snatchers will not be ignored..: Commissioner DS Chauhan IPS

**Telangana Media April:13 Reporter Mohammed waseem ullah**""Rachakonda CP DS Chauhan advised the officials to be vigilant against cyber crimes."Commissioner DS Chauhan held a review meeting with the staff of Rachakonda Commissionerate Cyber ??Crime and Crime Department at the Commissioner's office in Neradmet on Thursday. In this program, the commissioner said that the percentage of cyber crimes is increasing due to the new technological devices that are available in the modern technology era. It is stated that




technological devices must be used according to different types of requirements, but at the same time people should be aware about cyber crimes. The officials were advised to organize programs in other places by colleges with the participation of youth to increase public awareness about cyber crimes.The commissioner warned that those who cheat people in the name of fake lotteries, fake job advertisements, fake bank account information and fake gift boxes will be severely punished. Authorities were advised not to let those who harassing young women on social media go under any circumstances. The Commissioner said that due to the efforts and strict measures taken by the police, the menace of chain snatchers has reduced to a great extent in Rachakonda Commissionerate and women are going out peacefully and doing their work. The commissioner warned that those who commit crimes like chain snatching will not be spared. Officers are advised to work in co-ordination with the staff to reduce the number of crimes.The commissioner said that crimes can be controlled only if the officers and staff of all departments work in coordination. DCP Cyber ??Crimes Anuradha IPS, DCP Crime Madhukar Swamy, Cyber ??Crime ACP Venkatesham, Inspector and other officials participated in this program.

# సైబర్ నేరాల పట్ల ప్రజలు
# అప్రమత్తంగా ఉండాలి

- చైన్ స్నాచర్లను ఉపేక్షించేది లేదు, కఠినంగా వ్యవహరిస్తాం
- రాచకొండ పోలీసు కమిషనర్ డీఎస్.చౌహాన్



ప్రభ న్యూస్, హైదరాబాద్ :

సైబర్ నేరాలపట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని రాచకొండ సీపీ డీఎస్.చౌహాన్ సూచించారు. రాచకొండ కమిషనరేట్ సైబర్‌క్రైమ్, క్రైమ్ విభాగం అధికారులు, సిబ్బందితో కమిషనర్ డీఎస్.చౌహాన్ నేరేడ్‌మెట్‌లోని కమిషనర్ కార్యాలయంలో సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కమిషనర్ మాట్లాడుతూ ఆధునిక సాంకేతిక కాలంలో, అందుబాటులోకి వస్తున్న కొత్త సాంకేతిక పరిజ్ఞానం పరికరాల వల్ల సైబర్ నేరాల శాతం పెరుగుతోందని తెలిపారు. వివిధ రకాల అవసరాలకు అనుగుణంగా సాంకేతిక పరికరాలు ఉపయోగించక తప్పదని, కానీ అదే సమయంలో ప్రజలు సైబర్ నేరాల గురించి అవగాహన కలిగి వుండాలి అని పేర్కొన్నారు. సైబర్ నేరాల గురించి ప్రజల్లో అవగాహన పెరిగేలా యువత భాగస్వామ్యంతో కళాశాలలు, ఇతర ప్రదేశాల్లో కార్యక్రమాలు నిర్వహించాలని అధికారులకు సూచించారు. నకిలీ లాటరీలు, నకిలీ ఉద్యోగ ప్రకటనలు, నకిలీ బ్యాంకు అకౌంట్ సమాచారం, నకిలీ గిఫ్ట్ బాక్సుల వంటి పేరుతో ప్రజలను మోసం చేసే వారిని కఠినంగా శిక్షిస్తామని కమిషనర్ హెచ్చరించారు. సోషల్ మీడియాలో యువతులను వేధించే వారిని ఎట్టి పరిస్థితుల్లోనూ విడిచి పెట్టకూడదని అధికారులకు సూచించారు. పోలీసుల కృషి, కఠిన చర్యల వల్ల రాచకొండ కమిషనరేట్ పరిధిలో చైన్ స్నాచర్ల బెడద చాలా వరకు తగ్గిందని, మహిళలు ప్రశాంతంగా బయటకు వెళ్లి తమ పనులు చేసుకుంటున్నారని కమిషనర్ తెలిపారు. చైన్ స్నాచింగ్ వంటి నేరాలకు పాల్పడే వారిని ఉపేక్షించేది లేదని కమిషనర్ హెచ్చరించారు. నేరాల సంఖ్య తగ్గుముఖం పట్టేలా అధికారులు సిబ్బంది కలిసి సమన్వయంతో పనిచేయాలని సూచించారు. అన్ని విభాగాల అధికారులు సిబ్బంది కలిసి సమన్వయంతో పనిచేస్తేనే నేరాలు అదుపులో ఉంటాయని కమిషనర్ పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో డీసీపీ సైబర్ క్రైమ్స్ అనురాధ ఐపీఎస్, డీసీపీ క్రైమ్ మధుకర్ స్వామి, సైబర్ క్రైమ్ ఏసిపి వెంకటేశం, ఇన్స్పెక్టర్ లుఇతర అధికారులు పాల్గొన్నారు.

# సైబర్ నేరాల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలి

**రాచకొండ సీపీ డీఎస్ చౌహాన్**



**అల్వాల్:** సైబర్ నేరాల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని రాచకొండ సీపీ డీఎస్ చౌహాన్ అధికారులకు సూచించారు. గురువారం నేరేడ్‌మెట్‌లోని రాచకొండ కమిషనరేట్ సైబర్ క్రైమ్ విభాగం అధికారులు, సిబ్బందితో ఆయన సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆధునిక సాంకేతిక కాలంలో అందుబాటులోకి వస్తున్న కొత్త సాంకేతిక పరిజ్ఞానం, పరికరాల వల్ల సైబర్ నేరాల శాతం పెరుగుతోందని తెలిపారు. వివిధ రకాల అవసరాలకు అనుగుణంగా సాంకేతిక పరికరాలు ఉపయోగించక తప్పదన్నారు. కానీ అదే సమయంలో ప్రజలు సైబర్ నేరాల గురించి అవగాహన కలిగి ఉండాలని పేర్కొన్నారు. సైబర్ నేరాల గురించి ప్రజల్లో అవగాహన పెరిగేలా యువత భాగస్వామ్యంతో కళాశాలలు, ఇతర ప్రదేశాల్లో కార్యక్రమాలు నిర్వహించాలని అధికారులకు సూచించారు. నకిలీ లాటరీలు, నకిలీ ఉద్యోగ ప్రకటనలు, నకిలీ బ్యాంకు అకౌంట్ సమాచారం, నకిలీ గిఫ్ట్ బాక్సుల వంటి పేరుతో ప్రజలను మోసం చేసే వారిని కఠినంగా శిక్షిస్తామన్నారు. సోషల్ మీడియాలో యువతులను వేధించే వానికి ఎట్టి పరిస్థితులలోనూ విడిచి పెట్టకూడదని అధికారులకు సూచించారు. పోలీసుల కృషి, కఠిన చర్యలతో రాచకొండ కమిషనరేట్ పరిధిలో చైన్ స్నాచర్ల బెడద చాలా వరకు తగ్గిందని, మహిళలు ప్రశాంతంగా బయటకు వెళ్లి తమ పనులు చేసుకుంటున్నారని తెలిపారు. చైన్ స్నాచింగ్ వంటి నేరాలకు పాల్పడే వారిని ఉపేక్షించేది లేదని తెలిపారు. నేరాల సంఖ్య తగ్గుముఖం పట్టేలా అధికారులు సిబ్బంది కలిసి సమన్వయంతో పనిచేయాలని సూచించారు. కార్యక్రమంలో డీసీపీ సైబర్ క్రైమ్స్ అనురాధ, డీసీపీ క్రైమ్ మధుకర్ స్వామి, సైబర్ క్రైమ్ ఏసీపీ వెంకటేశం, ఇన్‌స్పెక్టర్లు, ఇతర సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# సైబర్ నేరాల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలి






సుదినం రిపోర్టర్ మల్కాజ్గిరి :సైబర్ నేరాల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని రాచకొండ సిపి డిఎస్ చౌహాన్ అధికారులను సూచించారు. ఈరోజురాచకొండ కమిషనరేట్ సైబర్ క్రైమ్ మరియు క్రైమ్ విభాగ అధికారులు మరియు సిబ్బందితో కమిషనర్ శ్రీ డి ఎస్ చౌహాన్ నేరేడ్ మెట్ లోని కమీషనర్ కార్యాలయంలో సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కమిషనర్ మాట్లాడుతూ.. ఆధునిక సాంకేతిక కాలంలో, అందుబాటులోకి వస్తున్న కొత్త సాంకేతిక పరిజ్ఞానం మరియు పరికరాల వల్ల సైబర్ నేరాల శాతం పెరుగుతొందని తెలిపారు. వివిధ రకాల అవసరాలకు అనుగుణంగా సాంకేతిక పరికరాలు ఉపయోగించక తప్పదని, కానీ అదే సమయంలొ ప్రజలు సైబర్ నేరాల గురించి అవగాహన కలిగి వుండాలి అని పేర్కొన్నారు. సైబర్ నేరాల గురించి ప్రజల్లో అవగాహన పెరిగేలా యువత భాగస్వామ్యంతో కళాశాలలు మరియు ఇతర ప్రదేశాల్లో కార్యక్రమాలు నిర్వహించాలని అధికారులకు సూచించారు. నకిలీ లాటరీలు, నకిలీ ఉద్యోగ ప్రకటనలు, నకిలీ బ్యాంకు అకౌంట్ సమాచారం మరియు నకిలీ గిఫ్ట్ బాక్సుల వంటి పేరుతో ప్రజలను మోసం చేసే వారిని కఠినంగా శిక్షిస్తామని కమిషనర్ హెచ్చరించారు. సోషల్ మీడియాలో యువతులను వేధించే వారిని ఎట్టి పరిస్థితుల్లోనూ విడిచి పెట్టకూడదని అధికారులకు సూచించారు.పోలీసుల కృషి, కఠిన చర్యల వల్ల రాచకొండ కమిషనరేట్ పరిధిలో చైన్ స్నాచర్ల బెడద చాలా వరకు తగ్గిందని, మహిళలు ప్రశాంతంగా బయటకు వెళ్లి తమ పనులు చేసుకుంటున్నారని కమిషనర్ తెలిపారు. చైన్ స్నాచింగ్ వంటి నేరాలకు పాల్పడే వారిని ఉపేక్షించేది లేదని కమిషనర్ హెచ్చరించారు. నేరాల సంఖ్య తగ్గుముఖం పట్టేలా అధికారులు సిబ్బంది కలసి సమన్వయంతో పనిచేయాలని సూచించారు. అన్ని విభాగాల అధికారులు సిబ్బంది కలసి సమన్వయంతో పనిచేస్తేనే నేరాలు అదుపులో ఉంటాయని కమిషనర్ పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో డీసీపీ సైబర్ క్రైమ్స్ అనురాధ ఐపీఎస్, డీసీపీ క్రైమ్ మధుకర్ స్వామి, సైబర్ క్రైమ్ ఏసిపి వెంకటేశం, ఇన్స్పెక్టర్ లు మరియు ఇతర అధికారులు పాల్గొన్నారు.

# సైబర్ నేరాలపై అప్రమత్తంగా ఉండాలి



మాట్లాడుతున్న డీఎస్ చౌహాన్

**హైదరాబాద్ సిటీ, ఏప్రిల్ 13 (ఆంధ్రజ్యోతి):** సైబర్ నేరాల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని రాచకొండ సీపీ డీఎస్ చౌహాన్ సూచించారు. సైబర్ నేరాలపై ఫిర్యాదులను వెంటనే స్వీకరించి, త్వరగతిన విచారణ చేయాలని అధికారులకు సూచించారు. గురువారం కమిషనరేట్‌లో సైబర్ క్రైం, క్రైమ్ విభాగాల అధికారులు, సిబ్బందితో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అందుబాటులో ఉన్న కొత్త టెక్నాలజీ కారణంగా సైబర్ నేరాలు పెరుగుతున్నాయన్నారు. ప్రస్తుత అవసరాలకు తగిన విధంగా గాడ్జెట్‌ల వినియోగం తప్పడం లేదని, సైబర్ నేరాలపై ప్రజలకు అవగాహన ఉండాలని అన్నారు. నకిలీ లాటరీలు, నకిలీ ఉద్యోగ ప్రకటనలు, నకిలీ బ్యాంక్ అకౌంట్ సమాచారం, నకిలీ గిఫ్ట్ బాక్స్‌ల వంటి పేరుతో ప్రజలను మోసం చేసే వారిని కఠినంగా శిక్షిస్తామని కమిషనర్ హెచ్చరించారు. సోషల్ మీడియాలో యువతులను వేధించే వారిని ఎట్టి పరిస్థితుల్లోనూ విడిచి పెట్టకూడదని అధికారులకు సూచించారు. కార్యక్రమంలో డీసీపీ సైబర్ క్రైం అనురాధ, ఏసీపీ వెంకటేశం, డీసీపీ క్రైం మధుకర్‌స్వామి, ఇన్‌స్పెక్టర్‌లు పాల్గొన్నారు.

# సైబర్ నేరాల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలి

- రాచకొండ సీపీ డీ.ఎస్. చౌహాన్
- సైబర్ నేరాలపై క్రైమ్ విభాగ అధికారులు, సిబ్బందితో సీపీ సమీక్షా



**నవతెలంగాణ-సిటీబ్యూరో**

సైబర్ నేరాల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని రాచకొండ సీపీ డీఎస్ చౌహాన్ సూచించారు. రాచకొండ పోలీస్ కమిషనరేట్‌లో గురువారం సైబర్ నేరాలపై క్రైమ్ విభాగ అధికారులు, సిబ్బందితో సీపీ సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా సీపీ మాట్లాడుతూ.. ఆధునిక సాంకేతిక కాలంలో, అందుబాటులోకి వస్తున్న కొత్త సాంకేతిక పరిజ్ఞానం, పరికరాల వల్ల సైబర్ నేరాల శాతం పెరుగుతోందని తెలిపారు. వివిధ రకాల అవసరాలకు అనుగుణంగా సాంకేతిక పరికరాలు ఉపయోగించక తప్పదన్నారు. అదే సమయంలో ప్రజలు సైబర్ నేరాలపై అవగాహన కలిగి ఉండాలన్నారు. సైబర్ నేరాలపై ప్రజల్లో అవగాహన పెరిగేలా యువత భాగస్వామ్యంతో కళాశాలలతోపాటు ఇతర ప్రదేశాల్లో కార్యక్రమాలు నిర్వహించాలని అధికారులకు సూచించారు. నకిలీ లాటరీలు, నకిలీ ఉద్యోగ ప్రకటనలు, బ్యాంక్ లింక్‌లు, గిఫ్టులు తదితర పేర్లతో సైబర్ నేరస్తులు ప్రజలను మోసం చేస్తున్నారని తెలిపారు. అలాంటి వారిని వారిని కఠినంగా శిక్షిస్తామని కమిషనర్ హెచ్చరించారు. సోషల్ మీడియాలో యువతులను వేధించే వారిని ఎట్టి పరిస్థితుల్లోనూ విడిచి పెట్టకూడదని అధికారులకు సూచించారు. చైన్ స్నాచింగ్ వంటి నేరాలకు పాల్పడే వారిని ఉపేక్షించేది లేదన్నారు. నేరాల సంఖ్య తగ్గుముఖం పట్టేలా అధికారులు సిబ్బంది కలిసి సమన్వయంతో పనిచేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో డీసీపీ సైబర్ క్రైమ్స్ అనురాధ, డీసీపీ క్రైమ్ మధుకర్ స్వామి, సైబర్ క్రైమ్ ఏసీపీ వెంకటేశం, ఇన్‌స్పెక్టర్లతోపాటు తదితర అధికారులు పాల్గొన్నారు.